క్లుప్తంగా

విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ



అల్లాదుర్గంలో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న భిక్షపతి

అల్లాదుర్గం(మెదక్): రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లో పరిస్థితి దారుణంగా ఉందని రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ భిక్షపతి అన్నారు. అల్లాదుర్గం బాలికల బీసీ హాస్టల్ విద్యార్థినులకు మంగళవారం రాత్రి దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ నిర్లక్ష్యంతో విద్యార్థులు పడరాని పాట్లు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అల్లాదుర్గం బీసీ హాస్టల్ బూత్ బంగ్లాను తలపిస్తుందన్నారు. ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లో అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెబుతున్న ఫలితం లేదన్నారు. బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గంలో గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మాజీ మంత్రి హరీశ్‌రావు ఆదేశాలతో హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వలస కూలీ మృతి



బిహారి జెరా (ఫైల్)

శివ్వంపేట(నర్సాపూర్): చికిత్స పొందుతూ వలస కూలీ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఎస్ఐ మధుకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన బిహారి జెరా(55) మండల పరిధిలోని రూప్ల తండాలో కుటుంబంతో కలిసి ఇటుక బట్టీల్లో పని చేస్తున్నారు. గత నెల 28న బట్టి వద్ద బుడితను లారీలో లోడ్ చేస్తున్న క్రమంలో కాలు జారీ కింద పడడంతో మెడ భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం హైదరాబాదులోని ఉస్మానియా ఆస్పత్రికి తరలించిగా, మంగళవారం రాత్రి మృతి చెందాడు. మృతుడి భార్య సిరిమతి జెరా ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నట్లు చెప్పారు.

రోడ్లపై కేజ్‌వీల్స్ నడిపితే చర్యలు

రేగోడ్(మెదక్): తారు రోడ్లపై కేజ్‌వీల్స్ నడిపితే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ పోచయ్య బుధవారం హెచ్చరించారు. కేజ్‌వీల్స్ నడపడం వలన రోడ్లు పాడవుతాయని చెప్పారు. నిబంధనలు పాటించకపోతే జరిమానాతో పాటు చర్యలు తప్పవన్నారు.

నిరుపేదలకు చేయూత



మనోహరాబాద్‌లో నిత్యావసర సరుకులను అందజేస్తున్న భాస్కర్‌యాదవ్

మనోహరాబాద్(తూప్రాన్): మండల కేంద్రానికి చెందిన యువకుడు చీర్ల భాస్కర్ యాదవ్ తన సొంత ఖర్చులతో గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబాలకు బియ్యంతో పాటు రేషన్ సామగ్రిని అందజేశారు. వీరికి అండగా ఉంటానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బాబురావు, రేణుగౌడ్, నర్సింగ్‌యాదవ్, శివగౌడ్, నవీన్, నరేష్‌గౌడ్ తదితరులున్నారు.

దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు

శివ్వంపేట(నర్సాపూర్): దాడికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మధుకర్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని తుక్యాతండాకు చెందిన సభావత్ రమేశ్, అతని స్నేహితుడు కోల నాజన్ కలిసి శివ్వంపేటలో ఓ రెస్టారెంట్ ఏర్పాటు చేశారు. మంగళవారం రాత్రి శివ్వంపేటకు చెందిన పెద్ద కోళ్ల ప్రవీణ్, చింతకింది భిక్షపతి రెస్టారెంట్‌కు వచ్చి చికెన్ లాలిపాప్స్ ఇవ్వాలని అడగడంతో సమయం అయిపోయిందని రెస్టారెంట్ క్లోజ్ చేస్తున్నామని చెప్పినా.. వినిపించుకోకుండా లోనికి ప్రవేశించి కౌంటర్‌పై ఉన్న రమేశ్‌పై దాడి చేశారని చెప్పారు. దాడికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చెప్పారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కల్హేర్(నారాయణఖేడ్): సిర్గాపూర్ మండలం వాసర్ 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో గురువారం విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నామని ట్రాన్స్‌కో ఏఈ శోభరాణి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చెట్ల కొమ్మలు, విద్యుత్ లైన్ సరిచేసే పనులు చేపడుతున్నామని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



టేక్మాల్(మెదక్): దనూరలో కేక్ కట్ చేస్తున్న యువకులు



వెంకటాపూర్(ఆర్)లో కేక్ కట్ చేస్తున్న చిన్నారులు



శివ్వంపేట(నర్సాపూర్): చాకరిమెట్లలో భక్తుల రద్దీ



కౌడిపల్లి(నర్సాపూర్): వెల్మకన్నలోని కాలభైరవస్వామికి పూజలు చేస్తున్న భక్తులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వివిధ గ్రామాల్లో నూతన సంవత్సరం వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

మండలంలోని వివిధ గ్రామాల్లోని ఆలయాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. తునికి నల్లపోచమ్మ ఆలయం, వెల్మకన్న శ్రీకాలభైరవస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

ఆలయాల్లో భక్తుల సందడి

శివ్వంపేట(నర్సాపూర్): నూతన సంవత్సరాల వేడుకలు ప్రజలు ఆనందోత్సవాలతో జరుపుకొన్నారు. బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయస్వామి, సికింద్లాపూర్ లక్ష్మీనర్సింహస్వామి, దొంతి వేణు గోపాలస్వామి ఆలయాల్లో వివిధ ప్రాంతాల తరలి వచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు ఇబ్బందులు రాకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓలు శ్రీనివాస్, శశిధర్ గుప్తా, ఆలయ ఫౌండర్, చైర్మన్ ఆంజనేయశర్మ, ప్రధాన అర్చకులు తదితరులు ఉన్నారు.

దనూరలో ..

టేక్మాల్(మెదక్): మండలంలోని దనూరలో గ్రామంలో రాజా యూత్ అధ్యక్షుడు, వెంకటేష్ ఫ్యాన్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యుడు రాజు ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేశారు.

బీసీగర్జనను విజయవంతం చేయాలి



మనోహరాబాద్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు

మనోహరాబాద్(తూప్రాన్): బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఈ నెల 3న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద చేపట్టే బీసీ గర్జనకు బీసీలందరు తరలిరావాలని మండల బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం మనోహరాబాద్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డిలో బీసీలకు 42 శాతం అమలు చేస్తామని హామినిచ్చారని, కానీఏడాది పూర్తయినా దాని ఊసేలేదన్నారు. ఈ విషయంపై ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో చేపట్టే బీసీ గర్జనకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ బీసీ నాయకులు దాసరి నరేష్, నాగభూషణం, భిక్షపతి, మహేష్, యాదవ్, యాదాగౌడ్, రాజుయాదవ్, యాదయ్య, మురళి మోహన్, బాలేష్‌గౌడ్ తదితరులున్నారు.

శబరిమలకు బయలుదేరిన అయ్యప్పస్వాములు



మనోహరాబాద్(తూప్రాన్): జీడిపల్లి శివాలయం వద్ద పూజలు చేస్తున్న అయ్యప్ప మాలాధారులు



శివ్వంపేట(నర్సాపూర్): ఇరుముడి పూజ



చిన్నశంకరంపేట(మెదక్): చందంపేటలో..

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని చందంపేట గ్రామంలో 41 రోజుల పాటు అయ్యప్ప దీక్షలో ఉన్న స్వాములు బుధవారం ఇరుముడి కట్టుకొని శబరిమలకు బయలుదేరారు. అంతకు ముందు పెద్దమ్మ దేవాలయం వద్ద గణపతి హోమం నిర్వహించి అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామి కీర్తనలతో ముందుకెళ్లారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి కాశీనాథ్ శర్మ, మహేశ్, రవి, సంజయ్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ శివకుమార్, మాజీ సర్పంచ్ స్వామిరాజ్ ఉన్నారు.

అయ్యప్పపడి పూజ

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలో అయ్యప్పస్వాముల ఆధ్వర్యంలో పడిపూజ మహోత్సవం కనులపండువగా నిర్వహించారు. కోదండరామస్వామి ఆలయంలో పడిపూజ అనంతరం ఇరిముడి పూజ వేద పండితుడు శాస్త్రుల వామనశర్మ ఆధ్వర్యంలో చేశారు. అనంతరం అయ్యప్ప మాలధారణ స్వాములు శబరిమలకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గురుస్వాముల శ్రీనివాస్, రాజు, రాము, సత్యనారాయణ, అయ్యప్పమాలధారణ స్వాములుపాల్గొన్నారు.

మనోహరాబాద్‌లో..

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం మనోహరాబాద్ మండల కేంద్రంలో, కాళ్లకల్, ముప్పిరెడ్డిపల్లి, కూచారం, కొండాపూర్ పరిశ్రమల వాడ తదితర గ్రామాల్లో యువకులు వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. పలు గ్రామాల్లో దేవాలయ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాళ్లకల్ బంగారమ్మ దేవాలయం వద్ద వివిధ గ్రామాల భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

11 మందిపై డ్రంకెన్‌డ్రైవ్ కేసులు



చిన్నశంకరంపేటలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపడుతున్న ఎస్ఐ నారాయణగౌడ్

చిన్నశంకరంపేట(మెదక్): నూతన సంవత్సర వేడుకల వేళ మంగళవారం రాత్రి మద్యం తాగి వాహనాలు నడిపిన 11 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపారు. ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి ఆదేశాలతో రాత్రి ప్రత్యేక డ్రంకన్ డ్రైవ్ నిర్వహించామని చెప్పారు. ఆయన మాట్లాడుతూ.. డ్రంకెన్ డ్రైవ్ చేయడం వల్ల ప్రమాదాలను కోరితెచ్చుకోవద్దని సూచించారు. వారం రోజుల పాటు నిత్యం డ్రంకెన్‌డ్రైవ్ నిర్వహిస్తామన్నారు.

నార్సింగిలో 9 మందిపై కేసులు..

నార్సింగి మండల కేంద్రంలో మంగళవారం రాత్రి డ్రంకెన్ అండ్ డ్రైవ్ చేసిన 9 మందిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ అహ్మద్ మోహినొద్దీన్ తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపిన వారిని గుర్తించి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

ఎనిమిది మందిపై..

కౌడిపల్లి(నర్సాపూర్): మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఎనిమిది మందిపై డ్రంకెన్‌డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ రంజిత్‌రెడ్డి బుధవారం తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా వాహనాల తనిఖీలో ఎనిమిది మంది మద్యం సేవించి వాహనాలు నడపడంతో కేసులు నమోదు చేశామని తెలిపారు.

హరీశ్‌రావును కలిసిన వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్: మాజీ మంత్రి హరీశ్‌రావును ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి బుధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఎంపీలను కలిసిన నేతలు

ములుగు(గజ్వేల్): మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మెదక్ ఎంపీ రఘునందన్‌రావును మండలంలోని కొత్తూరు మాజీ సర్పంచ్, బీజేపీ నేత చెట్టి సురేశ్‌గౌడ్, పలువురు నేతలు బుధవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఎంపీలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాలతో సత్కరించారు.

స్వయం ఉపాధితో ఎదగాలి

గజ్వేల్‌రూరల్: యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ గజ్వేల్ బ్రాంచ్ మేనేజర్ కిషోర్ పసునూరి పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో బుధవారం 'ఆహా గోలీ సోడా'కు సంబంధించిన పాకెట్ ఫ్రెండ్లీ బాటిల్‌ను మార్కెట్లోకి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి పొంది పది మందికి ఉపాధి కల్పించాలన్నారు. నిజాయితీగా రాణించే వారికి రుణసౌకర్యం కల్పించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కార్యక్రమంలో సిబ్బంది తరుణ్, సాయికుమార్, రమేశ్, అశోక్ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

గజ్వేల్: లయన్స్ క్లబ్ పేదలకు చేస్తున్న సేవలు అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ ఎన్‌సీ రాజమౌళి ప్రశంసించారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో బుధవారం 184వ అల్పాహార పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. క్లబ్ సేవలు నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ గోలీ సంతోష్, స్నేహ అధ్యక్షుడు మల్లేశం, లయన్ సత్యనారాయణ, పరమేశ్వరచారి, నేతి శ్రీనివాస్ పాల్గొన్నారు.

డీసీసీబీ సేవలతో ప్రయోజనం

నారాయణఖేడ్: డీసీసీ బ్యాంకు అందజేస్తున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి పేర్కొన్నారు. డీసీసీబీ ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం మేనేజర్ వెంకటేశం సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. క్యాలెండర్‌లో బ్యాంకు ద్వారా అందజేస్తున్న సేవలను ముద్రించడంపై ఎమ్మెల్యే అభినందించారు. జిల్లా సహకార కేంద్రం బ్యాంకు హౌసింగ్, విద్య, ఎస్ఎస్‌జీ, వ్యాపార రుణాలు సైతం తక్కువ వడ్డీకి ఇస్తుందన్నారు. డిపాజిట్లు, రికరింగ్ డిపాజిట్లపై అధిక వడ్డీని అందజేస్తుందన్నారు. అన్ని వర్గాల వారికి బ్యాంకు ద్వారా రుణాలు అందజేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉన్నారు.

నాచగిరి.. 'నయా' సిరి



సుప్రసిద్ధమైన నాచగిరి శ్రీలక్ష్మీనృసింహ క్షేత్రం బుధవారం నూతన సంవత్సర శోభతో అలరారింది. భక్తులతో కిక్కిరిసింది. హైదరాబాద్, సికింద్రాబాద్, ఉమ్మడి మెదక్, రంగారెడ్డి తదితర జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా ఆలయ ఈఓ అన్నపూర్ణ ఆధ్వర్యంలో సిబ్బంది జాగ్రత్తలు తీసుకున్నారు. స్వామివారి దర్శనానికి గంటన్నరపైగా సమయం పట్టింది.

వర్గల్(గజ్వేల్):



సాగులో మెలకువలు పాటించాలి

వ్యవసాయాధికారి రాం ప్రసాద్



టేక్మాల్(మెదక్): యాసంగి సీజన్‌లో వరి సాగుకు రైతులు సమాయత్తం అవుతున్నారు. కొందరు నారు పెంచేందుకు మడులు సిద్ధం చేసి, విత్తనాలు చల్లారు. నారుమడుల్లో తగు జాగ్రత్తలు పాటిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చని టేక్మాల్ వ్యవసాయాధికారి రాం ప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నారుమడుల్లో కలుపు, ముఖ్యంగా ఊద సమస్యలు ఎక్కువగా ఉంటాయన్నారు. నివారణకు ఎకరా నారుమడికి బుటీక్లోర్ 1.5 లీటర్ తీసుకొని 200ల లీటర్ల నీటిలో కలిపి విత్తనాలు విత్తిన సమయంలో లేక, 8వ రోజున మడిలో పిచికారీ చేయాలన్నారు. 15 రోజుల్లో సైహలోపాప్ బ్యుటైల్ 10 శాతం 400మి.లీ. 200లలీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. నాట్లు వేసిన 4 నుంచి 5 రోజులకు ఎకరాకు 30-40 గ్రాముల ఆక్సిడయార్జిల్ 25 కిలోల ఇసుకతో కలిపి చల్లుకోవాలి. పిచుకలు, అడవిపందులు రాకుండా నారుమడికి నాలుగు వైపులా నాలుగు పాడవాటికర్రలు ఏర్పాటు చేసి కవర్లు తొడగాలని, గాలి వీచినప్పుడు కవర్లు చప్పుడు అయి అవి దగ్గరకు రాకుండా ఉంటాయని తెలిపారు. పాత పల్లానికి రంధ్రం చేసి దానికి బుల్లెట్ కట్టినట్లయితే గాలికి అవి కదిలి శబ్దానికి పిచ్చుకలు, అడవిపందులు అటువైపుగా రావని, ఇలా చేస్తే రైతులు నారుమడులను కాపాడుకోవచ్చునన్నారు.

పార్టీని బలోపేతం చేయాలి

పార్టీ ప్రధాన కార్యదర్శి సిద్ధిరాములు



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

టేక్మాల్(మెదక్): బీజేపీని బలోపేతం చేయాలని బీజేపీ ర్టీ ప్రధాన కార్యదర్శి సిద్ధిరాములు అన్నారు. భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల సమావేశం మండల కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల సవాళ్ల కోసం పార్టీ తన సంసిద్ధతను పెంపొందించడానికి, మండలం అంతటా తన ప్రభావాన్ని పటిష్టం చేసుకోవాలన్నారు. సంస్థాగత ఎన్నికలు బీజేపీ అంతర్గత పునర్నిర్మాణానికి మూల స్తంభం, అట్టడుగు స్థాయి నిర్మాణం, సంస్థాగత క్రమశిక్షణపై నిబద్ధతను చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ సమావేశానికి పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి మఠం చంద్రశేఖర్, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు అరవింద్, జిల్లా కార్యదర్శి శామయ్య, గిరిజన మోర్చా అధ్యక్షులు రెడ్యానాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లుపేట రాజు, గిరిజన మోర్చా ఉపాధ్యక్షుడు మోహన్, మండల ఉపాధ్యక్షులు అంబయ్య రాములు, గిరిజన మోర్చా అధ్యక్షులు సేనాపతి, నాయకులు పుండరీకం, సుదర్శన్ రెడ్డి, బీసీ మోర్చా అధ్యక్షుడు శేఖర్, టేక్మాల్ పట్టణాధ్యక్షుడు నాగరాజు, బూత్ అధ్యక్షులు వెంకట్, శ్రీకాంత్ గౌడ్, రవికుమార్, మారుతి, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, సంగమేశ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి



నర్సాపూర్ రూరల్: లలిత కుటుంబ సభ్యులకు చెక్కులు అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నర్సాపూర్: సీఎంఆర్ఎఫ్ పేదలకు వరంలాంటిదని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. ఆమె బుధవారం నర్సాపూర్, కౌడిపల్లి మండలాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఆమె వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రామాగౌడ్ బుధవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన పానుగంటి వంశీకి రూ. 28,500, లంబాడి శ్రీనుకి రూ. 60వేలు, స్వరూపకి రూ. 60వేలు, పద్మ కిష్టయ్యకు రూ. 52,500, జోగిపేట రాజుకు రూ. 15,500, గొండ్ల యాదాగౌడ్‌కు రూ.15,500 చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు శంకర్‌గౌడ్, స్వప్న, నాయకులు కిషోర్‌గౌడ్, సత్యనారాయణ, మల్లేశం, ఎల్లం, కిష్టయ్య గోపాల్, రవి, శ్రీనివాస్‌గౌడ్, ప్రతాప్‌గౌడ్, శేఖులు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నాగులపల్లిలో..

నర్సాపూర్ రూరల్: మండలంలోని నాగులపల్లి గ్రామానికి చెందిన తాళ్ల లలిత అనారోగ్యంతో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులకు గ్రామ బీఆర్ఎస్ నాయకులు జీవన్‌రెడ్డి, సేనాధిపతి, శ్రీనివాస్ సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు.

ముత్యంరెడ్డి చేసిన సేవలు మరువలేనివి

మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి

తొగుట(దుబ్బాక)/మిరుదొడ్డి(దుబ్బాక)/దుబ్బాక టౌన్: స్వర్గీయ మాజీ మంత్రి ముత్యంరెడ్డి జయంతి సందర్భంగా బుధవారం పలు మండలాల్లో వేడుకలు నిర్వహించారు. తొగుట మండల పరిధిలోని బండారుపల్లి మదిర గ్రామం మెట్టు వద్ద ముత్యంరెడ్డి విగ్రహాన్ని దుబ్బాక కాంగ్రెస్ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డితో కలిసి మాల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరుకు ముత్యంరెడ్డి దుబ్బాక నియోజకవర్గానికి ముత్యం రెడ్డి చేసిన సేవలు మరువలేనివన్నారు. ఉమ్మడి రాష్ట్ర పాలనలో ఎక్కడా జరగని అభివృద్ధి చేసి చూపించిన ఘనత ఆయనకే దక్కుతుందని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు పూజల హరికృష్ణ, స్వామి, వెంకట్ స్వామి గౌడ్, విజయ్ రెడ్డి, నరేందర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాతూరి వెంకట్ స్వామి గౌడ్ మాట్లాడారు. దుబ్బాకలో నూతన వ్యవసాయ పద్ధతులను తీసుకువచ్చి రైతు బాంధవుడిగా వెలుగొందారని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు సుమలత, చంద్రశేఖర్, శంకర్, నారాయణ, శ్రీనివాస్‌గౌడ్, అనిల్, చందు, వెంకటేశం, సురేందర్‌రెడ్డి, స్వామి, యాదయ్య, నిజామొద్దీన్, పున్నవ్వ, విజయ తదితరులు పాల్గొన్నారు. దుబ్బాకలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొంగరి రవి ముత్యంరెడ్డి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, రాజిరెడ్డి, నరేందర్, భరత్, రాజశేఖర్, చంద్రారెడ్డి తదితరులున్నారు.